## క్లుప్తంగా

### వైఎస్సార్ బీమాతో పేదలకు ధీమా



వైఎస్సార్ బీమా నగదు అందిస్తున్న నాయకులు, సచివాలయ సిబ్బంది

పామూరు: వైఎస్సాఆర్ బీమా పేదల జీవితాలకు ధీమానిస్తోందని వైఎస్సార్ సీపీ యూత్ మండల అధ్యక్షుడు, పామూరు వైస్ ప్రెసిడెంట్ యాదాల సాయికిరణ్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్ అన్నారు. మండల కేంద్రమైన పామూరుకు చెందిన కటకం శంకర్ బుధవారం మృతి చెందాడు. శనివారం వైఎస్సార్ బీమా కింద మంజూరైన నగదును మృతుని భార్య కటకం అనూషకు అందజేశారు. గద్దె శేషు, కటకం శివ, రామయ్య పాల్గొన్నారు.

### అంకమ్మతల్లికి విరాళం

కందుకూరు: గ్రామదేవత అంకమ్మతల్లి ఆలయ పునః నిర్మాణానికి టీడీపీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు శనివారం భారీ విరాళాన్ని అందించారు. శనివారం సతీమణి సౌజన్యతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న ఆయన అనంతరం ఆలయ కమిటీ సభ్యులను కలిసి రూ. 5,00,116 చెక్కు అందజేశారు. దివి లింగయ్యనాయుడు, మాదాల మాల్యాద్రి, పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

### నిబంధనలు పాటించాలి



చెట్లను తొలగింపజేస్తున్న ఎస్సై ఖాదర్ బాషా

టంగుటూరు: వాహనదారులు నిబంధనలు పాటించాలని ఎస్సై ఖాదర్ బాషా అన్నారు. శనివారం వారికి అవగాహన కల్పించారు. హెల్మెట్ తప్పని సరిగా ధరించాలన్నారు. అనంతరం టంగుటూరు – ఒంగోలు రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను జేసీబీ తొలగించారు.

### నేడు గ్లోబల్ హ్యాండ్ వాష్ డే

కనిగిరి రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమం ఆదివారం నిర్వహిస్తున్న ఎంపీడీఓ జీవీబీ మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలన్నారు.

### నేటి నుంచి చదవడం మాకిష్టం

గుడ్లూరు: స్థానిక ఎర్రాప్రగడ గ్రంథాలయంలో ఆదివారం నుంచి 24 వరకు చదవడం మా కిష్టం కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రంథపాలకుడు ఎల్. ప్రభాకరరెడ్డి శనివారం తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

టంగుటూరు: దసరా సెలవుల్లో పిల్లలను గ్రంథాలయానికి పంపాలని గ్రంథాలయ నిర్వహకుడు గుమ్మడి వర్దన రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చదవటం మాకిష్టం కార్యక్రమం, వ్యాసరచన పోటీలు, కథలు చెప్పించటం, పాటల వంటి కార్యక్రమాలుంటాయని చెప్పారు.

### మలుపుల వద్ద సూచికల ఏర్పాటు



సూచికలు ఏర్పాటు చేస్తున్న ఎస్సై శివనాగరాజు

హనుమంతునిపాడు: రోడ్ల మలుపుల వద్ద వాహన దారులు అప్రమత్తంగా ఉంటూ డ్రైవింగ్‌లో జాగ్రత్తలు పాటించాలని ఎస్సై శివ నాగరాజు అన్నారు. శనివారం నో యాక్సిడెంట్ డే సందర్భంగా నంద్యాల, ఒంగోలు రహదారి, వేములపాడు ఘాట్ రోడ్డు, సత్రాలు మలుపు వద్ద ప్రమాద సూచకలు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి రోడ్లు, ఘాట్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది, మహమ్మదాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

### వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మార్కాపురం: వై ఏపీ నీడ్స్ జగన్(రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగంగా జిల్లా అధ్యక్షుడు డి.గోపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. మళ్లీ జగన్ సీఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని 20 లక్షల మంది దివ్యాంగులకు జనవరి నుంచి రూ.3 వేలు పింఛను ఇస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.

# నేటి నుంచి శరన్నవరాత్రి వేడుకలు



భైరవకోనలో విశిష్ట అలంకరణలో త్రిముఖదుర్గాదేవి అమ్మవారు



ప్రత్యేక అలంకరణలో కాల భైరవ స్వామి



పామూరు: విద్యుద్దీపాలంకరణలో వాసవీమాత ఆలయం



జరుగుమల్లి: విద్యుద్దీపాలంకరణలో పోలేరమ్మ ఆలయం

పామూరు: దసరా శరన్నవరాత్రి వేడుకలకు అమ్మణ్ణి ఆలయాలతో పాటు ఇతర దేవతామూర్తుల ఆలయాలు ముస్తాబవుతున్నాయి. తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో కొలువుదీరి నిష్టా గరిష్టమైన దీక్షతో మహర్నవమినాడు మహిషాసురుడిని వధించి, విజయదశమినాడు భక్తుల పూజలు అందుకుంటుంది. శరన్నవరాత్రి వేడుకలు నేడు ఆదివారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఇందుకోసం అమ్మణ్ణి ఆలయాలను ప్రత్యేకంగా మిరుమిట్లు గొలిపే విద్యుద్దీప కాంతులతో శోభాయమానంగా ముస్తాబు చేస్తున్నారు. పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయం, శ్రీ రమాసమేత వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం, వల్లీ భుజంగేశ్వరస్వామి ఆలయం, రుక్మిణి సత్యభామా సమేత శ్రీ మదన వేణుగోపాలస్వామి ఆలయం, శ్రీ వరదరాజస్వామి ఆలయం, సాయిబాబా ఆలయం, శ్రీ మహాలక్ష్మమ్మ ఆలయంతోపాటు పట్టణం, మండలంలోని పలు విష్ణు, శైవ ఆలయాల్లో శరన్నవరాత్రి వేడుకలు జరిపేందుకు దేవస్థాన కమిటీలు ఆలయాలను సిద్ధం చేస్తున్నారు.

**పామూరులో నవరాత్రి అలంకారాలు**

దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో వాసవీ మాత 15వ తేదీ ఆదివారం నాడు బాలత్రిపుర సుందరీదేవిగా, 16న మీనాక్షీదేవి, 17న పార్వతీదేవి, 18న అన్నపూర్ణాదేవి, 19న నారాయణీ దేవి, 20న శ్రీలక్ష్మీదేవి, 21న సరస్వతీ దేవి, 22న మహిషాసురమర్దిని, 23న శ్రీరాజరాజేశ్వరీదేవి, 24న శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి దేవి, 25న ఉదయం వసంతోత్సవం, రాత్రికి అమ్మవారికి పుష్పశయన అలంకరణలో భక్తులకు దర్శనమీయనుంది.

సీఎస్‌పురం (పామూరు): భైరవకోనలో ఆదివారం నుంచి దసరా శరన్నవరాత్రి వేడుకలు ప్రారంభంకానున్నాయి. సీఎస్‌పురంలోని కామాక్షీసమేత చంద్రమౌళీశ్వరస్వామి తదితర ఆలయాల్లో ఏర్పాట్లను పూర్తిచేశారు. త్రిముఖదుర్గాదేవి ఆలయంలో అమ్మవారు పలు రూపాల్లో దర్శనమిస్తారు.

జరుగుమల్లి: మండలంలోని కె.బిట్రగుంట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్న కాల భైరవ స్వామి దేవాలయంలో శనివారం ఉదయం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. హోమాలు ఆలయ పూజారి గూడల శ్రీనివాసరావు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఉభయ కర్తలు నల్లపురెడ్డి రమణా రెడ్డి–అంజమ్మ, శేఖరరెడ్డి–ప్రసన్న దంపతులు నిర్వహించారు. ఏర్పాట్లను దేవస్థానం ఇన్‌చార్జి బొందెల ఆంజనేయులు పర్య వేక్షించారు.



నందన మారెళ్లలోని బాలకోటేశ్వరస్వామి దేవస్థానం

మండలంలోని కామేపల్లి పోలేరమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నేటి నుంచి ( ఆదివారం ) ఈ నెల 23 వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ రావెళ్ళ శివశంకరు తెలిపారు. దసరా ఉత్సవాలకు పోలేరమ్మ దేవాలయం గాలి గోపురం, ఆవరణలో విద్యుత్ దీపాలతో పత్యేకంగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవారి మూల విరాట్‌కు ప్రత్యేక అలంకరణలు జరుగనున్నాయి. 20వ తేదీ సరస్వతీ దేవి అలంకారం, 21న లలితా త్రిపుర సుందరి అలంకారం, 22 దుర్గాదేవి అలంకారం, 23 న మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ సూరంపల్లి కొండయ్య, ఈఓ శివశంకరు తెలిపారు.

**ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు**

కనిగిరి రూరల్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు కనిగిరి పట్టణంతో పాటు, వివిధ గ్రామాల్లో గల ఆలయాలను ముస్తాబు చేశారు. దసరా సందర్భంగా పట్టణంలోని సాయిబాబా గుడిలో, వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో, కనకదుర్గమ్మ కొవెలలో, మండలంలోని నందన మారెళ్లలో గల శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు ఆదివారం నుంచి జరగనున్నాయి. సాయి బాబా దేవస్థానంలో ఈనెల 15 నుంచి 24వ తేదీ వరకు ప్రతి రోజు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, తిరుమల వేద పండితులచే హోమాలు, సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు జరుగుతాయని ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు తెలిపారు. గార్లపేట రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేదుకు ఏర్పాట్లు చేశారు. మండలంలోని నందనమారెళ్ల కొండపై కొలువైన బాలకోటేశ్వర స్వామి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి రామకృష్ణ శర్మ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



కరేడు విద్యార్థులతో బోధనా సిబ్బంది

ఉలవపాడు: మండల పరిధిలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికైన నట్లు వ్యాయామ అధ్యాపకులు ఓగుబోయిన శ్రీనివాసులు తెలిపారు. అండర్ 17 కబడ్డీ జట్టుకు పిన్ని మానస, వాయలరోహిణి, కుమారి శిరీష, బాలుర విభాగంలో కారుమంచి యశ్వంత్ ఎంపికయ్యారన్నారు. అండర్– 14 కబడ్డీ జట్టుకు కొండూరి కండిత ఎంపికై ంది. బాల్ బ్యాడ్మింటన్ అండర్ 14 విభాగంలో కసుకుర్తి నిహాల్ ఎంపికయ్యాడు. హెచ్‌ఎం శ్రీనివాసులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకులు రామిశెట్టి శ్రీనివాసరావు అభినందించారు.

## మాలకొండ ఆదాయం రూ.4,62,172

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఆదాయం శనివారం రూ.4,62,172లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. కుంకుమార్చన రూ.16,400, తలనీలాలురూ.16,775, ప్రత్యేక దర్శనం రూ.1,13,100, లడ్డూ ప్రసాదాలు రూ.1,42,585, అన్నదానం రూ.1,25,032, రూమ్ అద్దెలు రూ.13,360 కలిపి రూ.4,62,172 వచ్చినట్లు తెలిపారు.

## వినికిడి యంత్రం పంపిణీ



వినికిడి యంత్రం పంపిణీ చేస్తున్న రాఘవరెడ్డి

టంగుటూరు: వాసేపల్లిపాడు గ్రామానికి చెందిన మట్టా నాగజ్యోతి భర్త సునీల్ వినికిడి సమస్య కారణంగా బాధపడుతుండగా వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబుకు విషయం తెలిపారు. దీంతో ఆయన చొరవతో ప్రభుత్వ నుంచి మంజూరు చేయించిన వినికిడి యంత్రం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి చేతుల మీదగా శనివారం పంపిణీ చేశారు. మన్నం వెంకయ్య, వాసేపల్లిపాడు సర్పంచి సుబ్బారావు, ఉప్పాలపాటి శివరామరాజు, కట్టా శ్రీను, శ్రీరాములు, ఉప్పలపాటి సత్యనారాయణ రాజు, చక్కా రాజేశ్వరరావు, కొమ్ము బుజ్జి, వికలాంగుల నాయకులు పసుమర్తి రాజేషు పాల్గొన్నారు.

## పిచ్చాల మాలకొండారెడ్డి మృతి తీరనిలోటు



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పామూరు: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పిచ్చాల మాలకొండారెడ్డి మృతి తీరనిలోటని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. కంభాలదిన్నె గ్రామానికి చెందిన పార్టీ నాయకులు పిచ్చాల మాలకొండారెడ్డి (76) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గత అర్ధ రాత్రి ఆయన స్వగృహంలో మృతిచెందాడు. మృతునికి కుమారుడు ఉన్నారు. శనివారం మాజీ ఎంపీపీ పోతు కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, ఖాదర్‌బాషా, జె.గోవిందయ్య, కోటా వెంకట క్రిష్టారెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, ఎదురూరి రామిరెడ్డి, కొల్లా రమణయ్య, నక్కా మాల్యాద్రి నివాళులర్పించారు.

## వీల్ చైర్ పంపిణీ



వీల్ చైర్‌ను పంపిణీ చేస్తున్న డాక్టర్ పెరుగు మురళి, డాక్టర్ హరిత దంపతులు

కనిగిరి రూరల్: పేదలకు, దివ్యాంగులకు తమ వంతు సాయం ఎల్లప్పుడూ అందిస్తామని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ అన్నారు. డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా సతీమణి డాక్టర్ వై. హరిత పుట్టిన రోజు పురస్కరించుకుని మండలంలోని లింగారెడ్డిపల్లికి చెందిన దివ్యాంగుడు సీమోనుకు 'స్నేహ హస్తం ట్రస్ట్' ఆధ్వర్యంలో రూ. 15 వేల విలువ చేసే వీల్ చైర్ ను శనివారం అందచేశారు. ట్రస్ట్ చైర్మన్ డి. సుధీర్‌బాబు, వెంకటేశ్వర్లు, విద్యాధర్, బాలకృష్ణ, పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణపై తహసీల్దార్ విచారణ



కొలతలు వేస్తున్న రెవెన్యూ సిబ్బంది

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని రామాపురం నుంచి గాంధీనగర్‌వెళ్లే రోడ్డును కొందరు ఆక్రమించి అక్రమంగా ఎర్రచందనం చెట్లను సాగుచేశారు. దీనిపై రామాపురం, అగ్రహారం గ్రామస్తులు శుక్రవారం పామూరులో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వినతిపత్రం ఇచ్చారు. దీనిపై స్పందించిన సీఎస్‌పురం తహసీల్దార్ షేక్ నాగూర్‌మీరా శనివారం సంబంధిన రోడ్డు స్థలం, అందులో నాటిన ఎర్రచందనం చెట్లను పరిశీలించారు. సర్వేయర్ గురుబ్రహ్మం, సిబ్బందితో కొలతలు వేయించారు. కాగా ఆక్రమణలో సుమారు 490 చెట్లు సాగుచేస్తున్నట్లు గుర్తించారు. కాగా ఇప్పటికే చెట్ల సాగుదారునికి నోటీసులు ఇచ్చినట్లు 18వ తేదీలోగా వివరణ ఇవ్వాల్సి ఉందన్నారు. దీనిపై పూర్తి విచారణచేసి గ్రామస్తులకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని తహసీల్దార్ నాగూర్‌మీరా ఆయా గ్రామాలవారికి తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు గాధం శెట్టి లక్ష్మీనరసయ్య, వేంపాటి కాశయ్య, చల్లా రాఘవులు, ఆశం బాలిరెడ్డి, చినబాలిరెడ్డి, వీఆర్‌వోలు శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రతతో ఆరోగ్యం



డస్ట్ బిన్‌లను అందిస్తున్న ఎంపీపీ దంతులూరి, జెడ్పీటీసీ కస్తూరి రెడ్డి

కనిగిరి రూరల్: ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్, స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాల్లో అంతా భాగస్వాములు కావాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా 25 పంచాయతీల సర్పంచ్‌లకు, కార్యదర్శులకు తడిచెత్త, పొడి చెత్త సేకరించే డస్ట్ బిన్‌లను పంపిణీ చేశారు. ఈఓఆర్‌డీ అన్నమ్మ, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీడీఓ జీవీబీ మల్లికార్జునరావు, సీనియర్ అసిస్టెంట్ రహమత్ బాషా, వైస్ ఎంపీపీలు ఎల్. తిరుపతిరెడ్డి, జి. ధనుంజయ్, కోఆప్షన్ రహీం, జేసీఎస్ మండల కన్వీనర్ అట్లా రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరి పాలన సాగుతోందని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో శనివారం మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో మాట్లాడారు. సీసీ రోడ్ల ఏర్పాటుకు రూ. 60 లక్షలు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు మంజూరైనట్లు చెప్పారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ సహకారంతో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, వైస్ ఎంపీపీలు, లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి, గాలిబోయిన ధనుంజయ్, అట్లా రామచంద్రా రెడ్డి రహీం, నాగేంద్రా రెడ్డి, బాబు, బ్రహ్మారెడ్డి, నాగార్జున రెడ్డి, దమ్ము వెంకటయ్య పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత

వెలిగండ్ల: ఓ వ్యక్తి అక్రమంగా మద్యం అమ్ముతుండగా శనివారం స్థానిక ఎస్సై మహేష్‌కుమార్ పట్టుకున్నారు. పి. నాగులవరంలో అతని నుంచి 15 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేష్‌కుమార్ తెలిపారు.

**తెలంగాణ మద్యం స్వాధీనం**

కురిచేడు: మండలంలోని ఆవులమంద గ్రామానికి చెందిన గొట్టిపాటి రామకృష్ణ అనే వ్యక్తి వద్ద తెలంగాణకు చెందిన మద్యం బాటిళ్లను సెబ్ ఇన్‌స్పెక్టర్ సుందరరామయ్య తన సిబ్బందితో వెళ్లి శనివారం స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాయల్ స్టాగ్ విస్కీ 2 లీటర్ల బాటిళ్లు 5, మాన్సన్ హౌస్ 750 ఎంఎల్ ఒకటి, 375 యంఎల్ ఒకటి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

## ఇన్‌స్పైర్ జాతీయ అవార్డు గ్రహీతకు మంత్రి అభినందన



అవార్డు గ్రహీతలకు నగదు బహుమతిని అందచేస్తున్న మంత్రి సురేష్

పుల్లలచెరువు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.నిఖిల్, గైడ్‌టీచర్ ఎస్‌కే మస్తాన్ వలి జాతీయ స్థాయిలో ఇన్‌స్పైర్ అవార్డు పొందినందుకు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ విద్యార్థికి, గైడ్ టీచర్ లకు రూ.10 వేలు బహుమతిగా అందజేసి అభినందించారు. శనివారం మంత్రి కార్యాలయంలో అవార్డు గ్రహీతలను అభినందించి మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుంచి ఇటువంటి ప్రయోగాలు చేసి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావడం ఎంతో సంతోషం అని, మంచి ఆలోచనలతో ముందుకు సాగి ప్రభుత్వానికి, జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మంత్రి ఆకాంక్షించి అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉమామహేశ్వరరావు, నియోజకవర్గ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జానీబాష తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతగా ఉంటే సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు డీసీ వెంకటేశ్వర్లు

కనిగిరి రూరల్: మార్కెట్ యార్డ్ కమిటీల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగ, సిబ్బంది ఐక్యతగా ఉంటేనే సమస్యల సాధన సాధ్యమవుతుందని ఏఎంసీ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు డీసీ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఏఎంసీ కార్యాలయంలో శనివారం అవుట్ సోర్సింగ్ ఉద్యోగ, సిబ్బంది సమావేశం రవి అధ్యక్షతన జరిగింది. జిల్లా కమిటీ సభ్యులు అంజనదేవి, బి. రామలింగయ్య, యం. మల్లికార్జునరెడ్డి, శ్యాంబాబు, మాలకొండయ్య, ఫిరోజ్, ఖాశింపీరా తదితరులు పాల్గొన్నారు. జిల్లా కమిటీని ఏఎంసీ సిబ్బంది సన్మానించారు.

## నేటి నుంచి అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు



ప్రత్యేక అలంకారంలో రాజ్యలక్ష్మి అమ్మవారు

పెద్దారవీడు: మండలంలోని చట్లమిట్ల పంచాయతీ పరిధిలో రాజంపల్లి గ్రామంలో వెలసిన గొట్రాలికొండ తిరుమలనాథస్వామి ఆలయంలో 15 నుంచి 24వ తేదీ వరకు రాజ్యలక్ష్మీ అమ్మవారికి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక అలంకారాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు భవానీ ప్రసాద్ శనివారం తెలిపారు. 15న శుద్ధలక్ష్మి, 16న క్షీరసాగరకన్య, 17న గజలక్ష్మి (ఉదయం 10 గంటలకు పుష్పయాగం), 18న ధాన్యలక్ష్మి, 19న మహాలక్ష్మి, 20న విజయలక్ష్మి, 21న మహా సరస్వతి, 22న గాయత్రి (ఉదయం 9 గంటలకు చండీ హోమం), 23న వేదవతి, 24న రాజ్యలక్ష్మి సమేత గొట్రాలికొండ తిరుమలనాథస్వామి అలంకారం, 24న విజయదశమి (స్వామి వారు అశ్వ వాహనంపై గ్రామోత్సవం), 25న శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి వారి తిరు కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతి రోజు అమ్మవారికి కుంకుమార్చనలు, అభిషేకాలు, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రత్యేక పూజల్లో పాల్గొనే భక్తులు తమ పేర్లను ఆలయంలో తమ గోత్రనామాలతో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## విశ్వశాంతిని కాంక్షిస్తూ గాయత్రి యజ్ఞం

గిద్దలూరు రూరల్: విశ్వశాంతిని కాంక్షిస్తూ అమావాస్య సందర్భంగా పట్టణంలోని కాశినాయన నగర్‌లోని గాయత్రిమాత ఆలయంలో గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో శనివారం గాయత్రి యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ ధ్యాన మందిరం నిర్వాహకుడు పి.హనుమంతారెడ్డి మాట్లాడుతూ.. గాయత్రి యజ్ఞంతో సకల శుభాలు సంతరించుకుంటాయన్నారు. దేవీశరనవరాత్రుల సందర్భంగా 9 రోజులపాటు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిడతల సాయికల్పనారెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బీఎస్ నారాయణరెడ్డి, గాయత్రి పరివార్ సభ్యులు పాల్గొన్నారు.